# విజయవాడ వార్త



## రాజమండ్రి కల్తీపాల దుర్ఘటన దృష్ట్యా విజయవాడలో విస్తృత తనిఖీలు

**విజయవాడతూర్పు, ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త) :** రాజమండ్రిలో ఇటీవల జరిగిన దుర్ఘటన దృష్టిలో ఉంచుకుని విజయవాడలో విడి పాలు అమ్ముతున్న షాపులపై ఆహార భద్రత, నియంత్రణ అధికారులు, పశుసంవర్ధకశాఖ అధికారులు సంయుక్తంగా మంగళవారం దాడులు నిర్వహించి పాల నాణ్యతను తనిఖీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు



తెలిపారు. విజయవాడలోని కృష్ణలంక, పంట కాలువ రోడ్డు, కరెన్సీ నగర్, ప్రసాదంపాడు, గురునానక్ కాలనీ తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. వివిధ షాపుల నుండి 7 శాంపిల్స్ ని సేకరించారు. జరిగింది. వీటి పాల నాణ్యత నిర్ధారణకు హైదరాబాదులోని ప్రయోగశాలకు పంపిస్తామని వారు తెలిపారు. నిరంతరంగా జిల్లాలో తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయని, కల్తీ వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కల్తీ పాలు ఈ విధంగా తెలుసుకోండి**

పాలలో జరిగే వివిధ కల్తీలకు సంబంధించి కొన్ని చిట్కాలను పాటించాలని అధికారులు వినియోగదారులకు సూచించారు. పాలు బాగా చిక్కగా ఉండటానికి పాలలో పిండిని కలపటానికి అవకాశం ఉందని, దీనిని తెలుసుకోవడానికి కొద్దిగా పాల శాంపుల్ తీసుకొని దీనిలో రెండు చుక్కలు అయోడిన్ ని వేసినట్లయితే పాలు నీలి రంగు లోకి మారుతాయని వివరించారు. పాలల్లో అధిక వెన్న శాతం కొరకు వెజిటబుల్ నూనెలను కలుపుతారు. పాలు జిడ్డుగా ఉన్నట్లయితే దీనిని అనుమానించవచ్చున్నారు. పాలు చేదుగా ఉన్నా, దుర్గంధం తో ఉన్నా అటువంటి పాలను వినియోగించవద్దని సూచించారు. స్వచ్ఛమైన పాలు త్వరగా చెడిపోతాయి. పాలు ఎక్కువసేపు చెడిపోకుండా నిల్వ ఉన్నాయంటే వాటిలో హైడ్రోజన్ పెరాక్సైడ్ వంటి కెమికల్స్ ని వాడినట్లుగా అనుమానించాలన్నారు. పాల కల్తీపై అనుమానం ఉన్నట్లయితే ఫుడ్ సేఫ్టీ వారికి కానీ, పశుసంవర్ధక శాఖ వారికి కానీ తెలియపరిస్తే ఆ పాల శాంపిల్స్ సేకరించి, కల్తీ పాలుగా తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాలను ప్లాస్టిక్ లేదా అల్యూమినియం క్యాన్లలో రవాణా చేయరాదని, కేవలం స్టెయిన్ లెస్ స్టీలు క్యాన్లలో మాత్రమే రవాణా చేయాలని, విడి పాలు అమ్మే వారు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు.

## ఘనంగా శ్రీరామ కోటి మహోత్సవాలు

**నందిగామ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** నందిగామ పట్టణం శ్రీ సీతారామంజనేయ స్వామి దేవాలయంలో 73వ శ్రీరామ కోటి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ఈవో నారాయణ నరసింహ మూర్తి పర్యవేక్షణలో రెండవ రోజు మంగళవారం సీతారామ నామ సంకీర్తన సంఘం సభ్యులు కొత్త నాగ ప్రభాకర్ దివ్వల మురళి చింతలపూడి రమణరావు, ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు దివి రత్నమాచార్యులు, ఆదోక్షజాచార్యులు ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ వేదికపై శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి చల్లా బ్రహ్మేశ్వరావు, అనురాధ దంపతులు పూజలు నిర్వహించారు. తెనాలి పట్టణం నోరి నారాయణమూర్తి సుందరాకాండ కథాగానం సాయంత్రం అంబరీషోపాఖ్యానం ఉపన్యాసం, విజయవాడ నాట్యాంజలి కూచిపూడి నృత్యాలయం త్రినాధ ఆచారి శిష్య బృందం కూచిపూడి భరతనాట్యం జానపద నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.



## వర్షపు నీరు నగరంలో నిల్వ ఉండకుండా చర్యలు : ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ కార్పొరేషన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** పంట కాలువ డ్రైన్ 2.5 మీటర్లు ఉండగా, ప్రస్తుత డిపిఆర్ ప్రకారం 8 మీటర్ల వెడల్పు పెంచడం వల్ల వర్షపు నీరు నగరంలో నిలవ ఉండకుండా ప్రవహించేటట్లు చర్యలు తీసుకుంటున్నామని ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో ఆయనతో పాటు కమీషనర్ ధ్యానచంద్రల అధ్వర్యంలో మంగళవారం ఉదయం నగరాభివృద్ధిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా నగరంలో వర్షపు నీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా స్టాం డాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ తయారుచేసిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు(డిపిఆర్)ను సమీక్షించారు. నగరంలో ఇంకా వర్షపు నీటి డ్రైన్‌ల నిర్మాణం ఎక్కడైనా అసంపూర్తిగా ఉన్నాయో వాటిని పూర్తి చేసేటట్లుగాను, ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో వర్షపు నీటి నిల్వ సమస్య లేకుండా ఈ డ్రైన్లు నిర్మించే విధంగా డిపిఆర్ తయారు చేశామన్నారు. ముఖ్యంగా జక్కంపూడి, అంబాపురం, గొల్లపూడి, డ్రైన్లు నగర పరిధిలో ఎక్కడైనా కలుస్తున్నాయా అన్న విషయాన్ని గమనించమని పేర్కొన్నారు. నగరంలో అతి ముఖ్యమైన



త్రాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్య పరిష్కరించేందుకు త్వరలో ఒక డిపిఆర్‌ని తయారు చేసి ఇవ్వాలన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు నగరం లోని ముఖ్యమైన పార్కులకు ఎంపీ నిధులతో మరింత అభివృద్ధి చేయాలని దానికి ఏ పార్కులకు ఎటువంటి అవసరాలు ఉన్నాయో ఒక నివేదికను సమర్పించాలని అన్నారు. వాడుకనీరు శుద్ధి చేసే మిని సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటను నగరంలో నిర్మించాలన్నారు. నగరంలో ఫుడ్ కోర్టుల సంఖ్యను పెంచాలని, కృష్ణలంక ప్రాంతాలో ఒక ఫుడ్ కోర్టును ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరండా ఉంటుందన్నారు. నగర సుందరీకరణకు సర్కిళ్ళు, ఐలాండ్‌లు, జంక్షన్‌లు అభివృద్ధి చేయాలన్నారు. నగరంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు దూరం చేసే విధంగా కొత్త బ్రిడ్జిలకు ప్రణాళికాలు సిద్ధం చేయాలన్నారు. అందులో రైల్వే, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి సమన్వయంతో ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ పార్కుల అభివృద్ధికి సమగ్ర నివేదిక సమర్పిస్తామని, మంచినీటి పైప్‌లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజిపై డిపిఆర్‌లను మార్చి నెలాఖరుకల్లా అందిస్తామని, నగరంలో బ్రిడ్జిల నిర్మాణం విషయంలో రైల్వే, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే శాఖల సమన్వయంతో నగరపాలక సంస్థకు భారం తగ్గుతుందని, కృష్ణలంక ప్రాంతంలో ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలనే ఆలోచనపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, చీఫ్ ఇంజనీర్ (ఇంఛార్జి) పి.సత్యకుమారి, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జె.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస ఒడ్డి, జి.సామ్రాజ్యం, సురేఖ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్యాయం జరిగిన వారికి అండగా ఉండాలి : జస్టిస్ బట్టు దేవానంద్

**అమరావతి ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ప్రభుత్వం అన్యాయం జరిగిన వారికి అండగా ఉండవలసింది పోయి లబ్ధిదారుల పక్షం వహించడం సరైనది కాదని అన్నారు. జస్టిస్ బట్టు దేవానంద్ వాఖ్యానించారు. పశుసంవర్ధక శాఖ డైరెక్టర్‌గా డాక్టర్ టి. దామోదర నాయుడు పునర్నియామకాన్ని వ్యతిరేకిస్తూ ఏపీ పశుసంవర్ధక శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైకోర్టులో సవాల్ చేయగా న్యాయమూర్తి జస్టిస్ న్యాయపతి విజయ్ జనవరి 29, 2026న దామోదర నాయుడు నియామకం చెల్లదని తీర్పు వెలువరించారు. దాంతో డివిజన్ బెంచ్ కు వ్యక్తి గతం గా రైట్ అప్పీల్ కు వెళ్లిన డా.టి. దామోదర నాయుడుకి ఎటువంటి స్టే రిలీఫ్ లభించ లేదు. తిరిగి ఆయన తరపున ప్రభుత్వం / శాఖ రైట్ అప్పీల్ వేయడం తో 24/2/2024 న డివిజన్ బెంచ్ వాదనలు వినింది. జస్టిస్ బట్టు దేవానంద్ స్టే ఇవ్వడానికి నిరాకరించారు. ఈసందర్భంగా జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయం జరిగిన వారి పక్కన ఉండాలని ప్రభుత్వానికి చురకలు అంటించారు. ఈసందర్భంగా ఏపీ పశుసంవర్ధక శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. క్వో వారెంటో రాత ద్వారా ఇచ్చిన ఆదేశాలు ప్రకారం డా. దామోదర నాయుడు పదవి వెంటనే వదిలే విధంగా చర్యలు తీసుకోవాలని అర్హులైన ఫీడర్ క్యాడర్ లో ఉన్న అధికారులకు డిపిసి నిర్వహించి ప్రమోషన్లు ఇవ్వాలని ఈ రెండూ కూడా వెంటనే, ఆలస్యం లేకుండా చేయవల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదన్నారు


## ఆంజనేయపురంలో సిమెంటు రోడ్డు పనులు

**తిరువూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామంలో నూతనంగా మంజూరైన 35 లక్షల సిమెంటు రోడ్డు పనులను పరిశీలిస్తున్న గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు పంచాయతీరాజ్ ఏఈ కృష్ణ. అంతర్గత రహదారుల అభివృద్ధికి సహకరించిన ప్రజాప్రతినిధులకు అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## తిరువూరు మండలంలో పాల కేంద్రాలు తనిఖీ

**తిరువూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** కలెక్టర్, పశుసంవర్ధక శాఖ జెడి ఆదేశాల మేరకు ప్రైవేటు పాల కేంద్రాల్లో పాలు కల్తీ జరగకుండా మరియు పరిశుభ్రతపై పశువైద్యులు అభిలాష్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. రైతుల నుండి సేకరించే పాలు కల్తీయా ! కాదా అని ఎలా గుర్తించాలనే దానిపై పాలు సేకరించే వారికి అవగాహన కల్పించారు. తిరువూరు మండలంలోని వావిలాల, మునకుళ్ళ, రాజుగూడెం గ్రామాల్లో ఉదయం 8 గంటలకు పాల కేంద్రాలు తనిఖీ చేశారు.



## అకాలవర్షంతో పంటలకు నష్టం

**గంపలగూడెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** గంపలగూడెం మండలంలో మంగళవారం తెల్లవారుఝామున కురిసిన అకాలవర్షానికి వాణిజ్య పంటలు నేలమట్టమై రైతులు తీవ్రంగా నష్టపోయారు. గంపలగూడెం మండలంలో



సుదూరు 5వేల ఎకరాల్లో మిర్చి పంట సాగుచేయగా, మొదటికోతను కళ్లాల్లో ఆరబోసిన మిర్చి నీటిపాలైందని రైతులు వాపోతున్నారు. తునికిపాడు, దుందిరాలపాడు, ఊటుకూరు, నెమలి, రాజవరం, కొణిజర్ల గ్రామాలలో వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు వ్యవసాయ శాఖ ఇస్తున్న ప్రోత్సాహంతో గంపలగూడెం మండలంలో సాగు చేసిన మొక్కజొన్న పంట కూడా రాత్రి ఈదురు గాలులతో కురిసిన వర్షానికి నేలమట్టం అయింది. వ్యవసాయ అధికారులు ఇప్పటివరకు వేసిన అంచనా ప్రకారం 450 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ తెలిపారు.

## కంభంపాడులో సెకండ్ ఇంటర్ పరీక్షలకు 129మంది విద్యార్థులు హాజరు

**ఎ కొండూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో మంగళవారం సెకండ్ ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు చీఫ్ సూపరింటెండెంట్ కె.ప్రసాద్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ జి.మాజీమణి తెలిపారు. ఈ కళాశాలలో సెకండ్ ఇంటర్ 131మందిలో ఇద్దరు గైర్హాజర్ అవ్వగా 129మంది విద్యార్థులు పరీక్షలు రాశారని వీరు తెలిపారు. కృష్ణారావుపాలెం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాశాలకు చెందిన 44 మంది విద్యార్థులు కంభంపాడు పరీక్షా కేంద్రంలో పరీక్షలకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య తెలిపారు.

## 28నే లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### -ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు

**ఎ కొండూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి నెల ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌లను ఈ నెల 28న లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు తెలిపారు. మార్చి నెల 1వ తేదీ ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28వ తేదీన ఒక రోజు ముందు పెన్షన్ నగదు పంపిణీ జరుగుతుందని ఈ పెన్షన్ పంపిణీ నగదు రూ.3.10కోట్లు ఈ నెల 27న ఎ కొండూరు ఇండియన్ బ్యాంక్ డ్రా చేయనున్నట్లు ఎంపిడివో శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని 14 గ్రామ సచివాలయాల్లో 7279మంది లబ్దిదారులకు ఈ నెల 28న సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్‌లు సిబ్బంది నేరుగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి సొమ్మును అందజేస్తారని లబ్దిదారులు ఇళ్లవద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని 28న తీసుకోని లబ్దిదారులకు మార్చి 2న సోమవారం రోజు పంపిణీ చేస్తారని ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు తెలిపారు.

## ఆంటోని తట్టిల్ హౌస్ ఆఫ్ ఫన్‌లో కీర్తి సురేష్

**విజయవాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** వేర్ ద హార్ట్ ఈజ్ సీజన్ 9, రెండో ఎపిసోడ్‌లో నటి కీర్తి సురేష్ కొచ్చిలోని తన ఇంటిని అందమైన కలల సౌధంలా ఒక అద్భుత ప్రపంచంగా తీర్చిదిద్దుకున్నారని తెలిపారు. నగరం నడిబొడ్డున పచ్చని ప్రకృతి ఒడిలో వ్యక్తిగత జ్ఞాపకాలు, వినూత్న కళాఖండాల కలయికతో తన ఇంటిని పదిహేనేళ్ళ ప్రేమ ప్రయాణానికి ప్రతీకగా ఆమె మనతో పంచుకున్నారని ఏషియన్‌పెయింట్స్ ప్రతినిధులు తెలిపారు. జ్ఞాపకాలు, అర్థవంతమైన విశేషాలతో నిండిన తన ఇంటిని డిజైన్ చేసుకున్న అనుభవం గురించి వివరించారన్నారు.


## ఉల్లాసంగా,ఉత్సాహంగా సాగిన ఎమ్మెల్యేల క్రీడా పోటీలు

**విజయవాడ, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :** శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన ఆటల పోటీలు ఆట విడుపుగా సాగాయి. నిత్యం ప్రజా సమస్యలు, అభివృద్ధి పథకాల అమలు, పలు వ్యక్తిగత అంశాలతో బిజీబిజీగా గడిపే సభ్యులు ఈ క్రీడా పోటీలలో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. సభ్యుల స్నేహ పూర్వక వాతావరణం మధ్య ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో



ఈ క్రీడా పోటీలు జరిగాయి. దాదాపు అరవై ఏళ్ళ వయస్సున్న సభ్యులు సైతం ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొనడం విశేషం. ఈ ఏడాది క్రీడా పోటీలలో మహిళా ఎమ్మెల్యేలు సైతం పెద్ద ఎత్తున పాల్గొనడం ఈ పోటీలకు





మరింత వన్నె తెచ్చింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు పోటీలు కొనసాగాయి. శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఈ పోటీలలో ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, విజయవాడ ఎమ్మెల్యే









గద్దె రామమోహనరావు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు ఆధ్వర్యంలో సాగిన కబడ్డీ పోటీ ఆసక్తికరంగా మారింది. తొలుత టగ్ ఆఫ్ వార్ పోటీతో పోటీలు ప్రారంభం కాగా రఘురామకృష్ణంరాజు జట్టు పోటీలో గెలుపొందింది. 50 మీటర్ల పరుగు పందెంలో కూడా 50 ఏళ్ళ పైబడిన ఎమ్మెల్యేలకు నిర్వహించారు.

## శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ

**గంపలగూడెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసివున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవవాల సందర్భంగా దేవస్థానం అధికారులు చేస్తున్న ఏర్పాట్లను మైలవరం ఏసీపీ ప్రసాదరావు మంగళవారం పరిశీలించారు. ఈనెల 28 నుండి మార్చి 5 వరకు జరుగునున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఏసిపి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. దేవాలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహనాధికారి శ్రీమతి ఎన్. సంధ్య, గంపలగూడెం ఎస్ ఐ, అనిల్ కుమార్, నెమలి గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, వడ్లమూడి రాజశేఖర్, వనమా చిన్న అనంతరామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**నందిగామ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** గ్రామాలలో నిర్వహించే భూములు రీ సర్వే రెవిన్యూ సదస్సులను ప్రతి రైతు సద్వినియోగం పరుచుకోవాలని నందిగామ తాసిల్దార్ నూతక్కి సురేష్ బాబు పేర్కొన్నారు. భూములు రీ సర్వే చేసిన రాజముద్ర పట్టాదార్ పాస్ పుస్తకాల అందించేందుకు నందిగామ మండల పరిధిలోని గొల్లమూడి రుద్రవరం జొన్నలగడ్డ చందాపురం తక్కెళ్ళపాడు గ్రామాల్లో మంగళవారం గ్రామ రెవెన్యూ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నూతక్కి సురేష్ బాబు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూములు రైతులకు సంబంధించి పేర్లు తప్పుబడిన , సర్వే నంబర్లు గాని వారికి సంబంధించినవి వెంటనే సరిచేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందని తాసిల్దార్ రైతులకు తెలిపారు. రైతుల సంబంధించిన వివరాలలో తప్పులు ఉంటే సరిచేసి ఏప్రిల్ నెలలో సుమారు 4260 నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల రైతులకు అందించడం జరుగుతుందని తాసిల్దార్ సభ పూర్వకంగా తెలియజేయడం జరిగింది. ఈ గ్రామసభ కార్యక్రమం నందు వీఆర్వోల తో పాటు రైతులు నాయకులు పాల్గొన్నారు.



# రూ.69.25లక్షల విలువైన సొత్తు రికవరీ

**-చింతలపూడి ఛోరీ కేసును చేధించిన పొన్నూరురూరల్ పోలీసులు -కేసును చేధించిన పోలీసులకు ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేత**

పొన్నూరు, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతలపూడిలో జరిగిన ఛోరీ కేసును చేధించడంలో పొన్నూరు రూరల్ పోలీసులు చూపిన చొరవను జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ కొనియాడారు. గుంటూరు ఎస్పీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఛోరీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 16వ తేదీన పొన్నూరు మండలం, చింతలపూడి గ్రామంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తల్లి ధూళిపాళ్ళ ప్రమీలాదేవి ఇంట్లో ఛోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమీలాదేవి ఇంట్లోకి చొరబడిన దొంగలు



ఇంటిలోని ఇనుప బీరువాను పగులకొట్టి, బీరువాలోని 42సవర్ల బంగారు ఆభరణాలు, 10.5కిలోల వెండి వస్తువులు, లక్ష రూపాయల నగదు మొత్తం విలువ సుమారు రూ.69.25లక్షలు దోపిడీ చేసి పరారయ్యారు. పొన్నూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని పరారైన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, తెనాలి డిఎస్పీ జనార్ధనరావు ఆదేశాల మేరకు పొన్నూరు రూరల్ సిఐ పి.కృష్ణయ్య, రూరల్ ఎస్సై వాగాల శ్రీహరి బృందాలుగా విడిపోయి దొంగల ఆచూకి కోసం విశేషంగా కృషి చేశారు. కేవలం ఏడు రోజుల్లోనే దోపిడికి పాల్పడిన ఐదుగురు నిందితులను ఆరెస్టు చేశారు.నిందితుల ఆచూకి కోసం కీలక పాత్ర పోషించిన చేతి వేలిముద్రలు,సీడిఆర్ ఎనాలిసిస్, టవర్ లొకేషన్, పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలను పరిశీలన, తదితర సాంకేతిక సాధనాలను వినియోగించారు. సిఐ కృష్ణయ్య నేరం జరిగిన ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. వేలిముద్రల నిపుణులు ఇచ్చిన సమాచారం మేరకు ఒక కారులో అనుమానాస్పందంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను అదపులోకి తీసుకొని సంఘటనా స్థలంలో లభించిన భౌతిక ఆధారాలు, సాంకేతిక బృందం అందించిన సాంకేతిక ఆధారాలను బట్టి కేసును విచారణ చేశారు. ఏలూరు జిల్లా, పడపాడు గ్రామానికి చెందిన సత్తెనపల్లి రాకేష్, ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, ఈతముక్కల గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ ఆశీర్వాదం, తూర్పుగోదావరి జిల్లా, ఏలూరు కంధ్రిపాడు కాలనీకి చెందిన జల్లి దెయన్‌కుమార్, ఏలూరు జిల్లా, మొండికోడు గ్రామానికి చెందిన నక్కా దుర్గాప్రసాద్, ఏలూరు మండలం, తాడిపర్రు గ్రామానికి చెందిన వైకాపా సర్పంచి గుడిపూడి రఘు, ఏలూరు జిల్లా, పెదపాడు గ్రామానికి చెందిన సత్తెనపల్లి లక్ష్మి, ఏలూరు జిల్లా, చాటపర్రు గ్రామానికి చెందిన దగ్గుమల్లి చినబాబు, ఏలూరు జిల్లా, చాటపర్రు గ్రామానికి చెందిన పమ్మి కృపాశామ్యూల్‌లు ఉన్నారు. వీరు రాత్రి పూట తాళాలు వేసి ఉన్న ఇంటి తలుపులు పగులకొట్టి ఇండ్లో వున్న విలువైన వస్తువులను దొంగిలించి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుని చెడు వ్యసనాలకు




ఖర్చుపెడుతూ ఉంటారని విచారణలో తేలినట్లు చెప్పారు. వీరిలో ఇద్దరు ముద్దాయిలు పరారీలో ఉన్నట్లు చెప్పారు. మొదటి ముద్దాయి పాత నేరస్తుడు సత్తెనపల్లి రాకేష్‌పై జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 34దొంగతనం కేసులు ఉన్నట్లు చెప్పారు. ఇతనిపై జిల్లా నిఘా ఎక్కువగా ఉంచినట్లు చెప్పారు. ప్రకాశం జిల్లాలో అతనికి విక్కీ అనే వ్యక్తి ద్వారా పరిచయం అయిన ఎ2ముద్దాయి ఆశీర్వాదం ద్వారా కొత్త ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తే పట్టుకోరు అనే ఉద్దేశంతో కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామస్తుడైన ఆశీర్వాదం చూపించిన తాళం వేసిన ఇళ్ళను రెక్కి నిర్వహించి దొంగతనాలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఈ నెల 16వ తేదీన చింతలపూడి గ్రామంలో ధూళిపాళ్ళ ప్రమీలాదేవి ఇల్లు తాళం వేసి ఉండగా పగటి సమయంలో రాకేష్, ఆశిష్, ఆశీర్వాదంలు వచ్చి రెక్కి నిర్వహించి అర్ధరాత్రి 1.30గంటల నుండి 2.30గంటల మధ్య చీరాలలో దొంగతనం చేసిన ఇండికా కారులో వచ్చి దొంగతనం చేశారు. ప్రజలు కూడా ఛోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విలువైన వస్తువులను భద్రపరచుకోవాలని సూచించారు. కేసును చేధించడంలో ప్రతిభ కనబరచిన తెనాలి డిఎస్పీ జనార్ధనరావు, రూరల్ సిఐ పి.కృష్ణయ్య, రూరల్, చేబ్రోలు ఎస్సైలు వాగాల శ్రీహరి, వీరనారాయణ, ఎఎస్సై శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ నరేష్, కానిస్టేబుళ్ళు రవి.శివయ్య, సుధీర్, గోవిందరాజు, హోంగార్డు రాజేష్‌ల బృందాన్ని ఎస్పీ అభినందించారు. వీరికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

## అతావుల్లా బాబా దర్బార్‌లో రంజాన్ నెల ఇఫ్తార్ విందులతో ఆధ్యాతిక శోభ

**ఎ కొండూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ముస్లింల పవిత్ర రంజాన్ నెల ఉపవాసాల మాసం కావడంతో ఎ కొండూరు మండలం చీమలపాడు షరీఫ్‌లో హజరత్ ముహమ్మద్ అతావుల్లా బాబా దర్బార్ బాబె బొగ్దాద్ షరీఫ్‌లో ఉపవాస దీక్షా పరులతో పాటు హిందూ క్రైస్తవ సోదరులకు సైతం ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేస్తుండడంతో అతావుల్లా బాబా దర్బార్‌లో రంజాన్ నెలమాసం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుని కులమత వర్గ విచక్షణ





లేకుండా ఈ దర్బార్‌లో ఇఫ్తార్ విందు ప్రతిరోజు రాత్రి అన్నదానం నిర్వహిస్తుండడంతో మత సామరస్యం సోదరభావం సమానత్వం సెక్యులర్ పునాదులు పరిఢవిల్లుతున్నాయని హిందూ క్రైస్తవ సోదరులు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందులు ప్రతి ఏడాది రంజాన్ మాసంలో నిర్వహిస్తున్నాగానే ఈ ఏడాది రంజాన్ నెలరోజులు నిర్వహిస్తున్నట్టు అలుపెరుగని అన్నదాత నబీలుల్ బేలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా బాబా ఆధ్యాత్మిక వారసుడు ఎంఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి ఖాజాబాబాతో పాటు జాఫర్ సాదిక్ బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు, ఖాదర్‌షా బాబా కుటుంబం మొత్తం ఈ ఇఫ్తార్ విందుల్లో పాల్గొని ఉపవాస దీక్షాపరులకు ఇంకా ఇతర మతస్తుల వారికి సేవలందిస్తున్నారు.

## ఆర్‌విఆర్‌జెసి ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐ విప్లవం సాంకేతిక భవిష్యత్తు పై సదస్సు

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** భవిష్యత్ ప్రపంచాన్ని కృత్రిమ మేధస్సు (ఏఐ) పూర్తిగా మార్చబోతోందని, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరమని అమెరికాకు చెందిన సెలెబి సంస్థ సహ వ్యవస్థాపకులు శ్రీ రాజా కర్నం పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని



ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఐ.ఎస్.టి.ఈ. స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో నాలెడ్జ్ , కమ్యూనికేషన్ అండ్ ఫ్యూచర్ ఆఫ్ టెక్నాలజీ ఏ.ఐ రెవల్యూషన్ " అనే అంశంపై నిర్వహించిన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజా కర్నం అభివృద్ధి చెందిన దేశాల్లో వివిధ రంగాల్లో అమలు చేస్తున్న ఆధునిక సాంకేతికతలు, కృత్రిమ మేధస్సు ప్రభావం గురించి విద్యార్థులకు వివరించారు. భవిష్యత్తులో టెక్నాలజీ రంగంలో ముందంజలో నిలవాలంటే నూతన ఆవిష్కరణలను అర్థం చేసుకుని, అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇండస్ట్రీ 4.0 యుగానికి ఏఐ నూతన దిశను చూపుతోందని, దీనికి అనుగుణంగా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకోవడం అవసరమని తెలిపారు. ఏ.ఐ, డేటా అనలిటిక్స్, ఆటోమేషన్ వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి నిపుణులతో నిర్వహించే ఇటువంటి సదస్సులు విద్యార్థులకు ప్రపంచవ్యాప్త విజ్ఞానాన్ని అందించే వేదికలుగా నిలుస్తాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, కళాశాల ఐ.ఎస్.టి.ఈ. చాప్టర్ కన్వీనర్ డా.ఎమ్. విజయ, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ను కలిసిన ముస్లీం మైనారిటీ నాయకులు

**కంచికచర్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** కంచికచర్ల మండలమునకు ప్రభుత్వ ముస్లిం ఖాజీగా నియమితులైన షేక్ అబ్దుల్ రషీద్ మంగళవారం నాడు మైనారిటీ మరియు కూటమి నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కంచికచర్ల మండల ముస్లిం ఖాజీగా నియమితులైన షేక్ అబ్దుల్ రషీద్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మైనారిటీ సోదర, సోదరీమణుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు. మైనారిటీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేసే దిశగా ఖాజీలు



ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ కరిముల్లా, ఏచూరి రాము, షేక్ కమల్ పాషా, మహమ్మద్ నజీర్, షేక్ మౌలాలి, షేక్ అబ్దుల్ రెహమాన్, షేక్ రెహమాన్, మైనారిటీ ఓబీసీ నాయకులు మహమ్మద్ ఇక్బాల్ షేక్ ఇమామ్ జానీ, సయ్యద్ అసిన్ భాష కూటమి నాయకులు, మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్

**- విద్యాసంస్థల సమీపంలోని పాన్ షాపులపై ఈగల్ సెల్ మెరుపు దాడులు**

**విజయవాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** విద్యాసంస్థల పరిసరాల్లో మాదకద్రవ్యాలు, పొగాకు ఉత్పత్తుల నివారణే లక్ష్యంగా ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్త్ పేరుతో ఈగల్ సెల్ బృందం మంగళవారం విజయవాడలో మంగళవారం మాచవరం పోలీసులతో కలిసి విస్తృత తనిఖీలు చేపట్టింది. ఈగల్ సెల్ ఛీఫ్ ఆకే రవికృష్ణ, ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ రవీంద్రకు అందిన సమాచారం మేరకు ఈగల్ ఎస్సై వీరాంజనేయులు, రాంబాబు మరియు టీం సభ్యులు ఈ దాడులు నిర్వహించారు.

**ముఖ్య అంశాలు:** ప్రాంతాలు: మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గవర్నమెంట్ డెంటల్ కాలేజీ, సిద్ధార్థ ఫార్మసీ కాలేజీ, పిబి సిద్ధార్థ కాలేజీ, మరియు బిఎస్ఆర్ఎం చెన్నై హోటల్ మేనేజ్మెంట్ కాలేజీ పరిసరాల్లో ఈ తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న ఐదు పాన్ షాపులపై కోట్పా యాక్ట్ 2003 నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను సదరు షాపుల యజమానులకు భారీ జరిమానాలు విధించారు. ఈగల్ టీం అధికారులు ఈ సందర్భంగా



మాట్లాడుతూ విద్యాసంస్థలకు 100 మీటర్ల లోపు ఎటువంటి పొగాకు లేదా నిషా ఉత్పత్తులను విక్రయించడం నేరం అని, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్యాంపస్ పరిసరాలను ఆరోగ్యవంతంగా ఉంచడంలో ప్రజలు మరియు వ్యాపారులు సహకరించాలన్నారు.

## సోనాట కొత్త బ్రాండ్ ఫిల్మ్ వాచ్ అవుట్ ఫర్ అజ్

**విజయవాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** లక్ష్యం, వేగం మరియు ఆత్మవిశ్వాసంతో నడిచే తరాన్ని సోనాట యొక్క కొత్త బ్రాండ్ ఫిల్మ్, వాచ్ అవుట్ ఫర్ అజ్ వేడుక జరుపుకుంటునట్లు టైటాన్ కంపెనీలో అనలాగ్ వాచీల చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రంజని కృష్ణస్వామి తెలిపారు. హీరోలను వారు ఎక్కడి నుండి వచ్చారో కాదు, వారు ఎంత దూరం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారనే దాని ద్వారా నిర్వచిస్తారన్నారు.

# జల్ జీవన్ మిషన్ పనుల పై ప్రత్యేక దృష్టిపెట్టండి

## జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :** జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పనులపై ప్రత్యేక దృష్టిపెట్టి త్వరితగతిన పూర్తయ్యి, పథకం ఫలాలు ప్రజలకు చేరువయ్యేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. అధ్యక్షతన జిల్లా జల, పారిశుధ్య మిషన్ (డీడబ్ల్యూఎస్ఎం) సమావేశం విజయవాడ కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జల్ జీవన్ మిషన్ కుళాయి కనెక్షన్లలో పురోగతితో పాటు పథకం పనితీరుపై సమీక్షించారు. స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్) ఓడీఎఫ్ ప్లస్, ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ, నీటి నాణ్యత పర్యవేక్షణ, నిఘా తదితరాలపై చర్చించారు. ఎ.కొండూరులో మండలంలోని సీకేడీ ప్రభావిత ప్రాంతాల్లో ఇంటి కుళాయి కనెక్షన్ల భౌతిక స్థితిని పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. 100 శాతం కనెక్షన్లు కల్పించేందుకు డీపీవోకు ఆదేశాలిచ్చారు. గొల్మ్మడల తండా, జమలగడ్డ, దీప్లానగర్ ఆవాసాలకు అవసరమైన వాటర్ సంప్ నిర్మాణం పూర్తిచేసి మార్చి నాటికి తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. వేసవిలో ఎక్కడా తాగునీటికి కొరత లేకుండా పకడ్బందీ ప్రణాళికలు అమలు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. నిరంతర నాణ్యమైన తాగునీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. షెడ్యూలు ప్రకారం చేతి పంపులు, బోర్‌వెల్స్ మరమ్మతులు, పైపులైన్ల లీకేజీల నివారణ, కలుషిత నివారణ వంటి వాటి పనులు జరిగేలా చూడాలన్నారు. ఆరోగ్యం, విద్య, మహిళా శిశు సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో తాగునీటి సరఫరా వ్యవస్థలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు.స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో స్వచ్ఛమైన తాగునీటి సరఫరా కూడా కీలక అంశమని, ఈ నేపథ్యంలో నీటి నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థను పకడ్బందీగా అమలుచేయాలని స్పష్టం చేశారు. మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్దిష్ట కాలపరిమితుల్లో నీటి వనరుల శాంపిళ్లను పరీక్షించి, ఫలితాలను ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. పీహెచ్, టీడీఎస్, హార్డ్‌నెస్, ఫ్లోరైడ్, ఐరన్, నైట్రేట్ వంటి వాటితో పాటు భౌతిక, రసాయన, బాక్టీరియా సంబంధమైన పరిమితులపై దృష్టిసారించాలన్నారు. క్లోరినేషన్‌తో పాటు పాఠశాలలు, అంగన్వాడీలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, హాస్టళ్లు వంటి వాటిలో ట్యాంకుల శుద్ధి సరైన విధంగా జరిగేలా సమన్వయ శాఖల అధికారుల పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.సమావేశంలో జెడ్‌పీ సీఈవో కె.కన్నమనాయుడు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎ.రామకృష్ణారావు, డీపీవో పి.లావణ్యకుమారి, డ్వామా పీడీ ఎ.రాము, వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, విద్య, వైద్యం, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో శనగలు, కందులు, మినుముల కొనుగోలు ప్రారంభం

**విజయవాడ, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :** ఎన్టీఆర్ జిల్లాలో రైతుల నుంచి శనగలు, కందులు, మినుములు కొనుగోలు ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభించినట్లుగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. రబీ ( 202526) లో అపరాలు సాగు చేసిన రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. శెనగలకు ప్రభుత్వ కనీసం మద్దతు ధరగా రూ. 5,875 ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలోని ఏడు మండలాల్లో సుమారు 5,166 హెక్టార్ల విస్తీర్ణంలో శనగ పంట సాగు చేయగా 13,003 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందని తెలిపారు. రైతులు పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించాలని కోరారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో సీఎం యాప్ లో వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. నమోదుకు సాగు చేసిన రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రానికి వెళ్లి తమ బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డుతో అనుసంధానించిన బ్యాంక్ ఖాతా నెంబర్ , అవసరమైన జిరాక్స్ పత్రాలు సమర్పించాలని కోరారు. జిల్లాలో 50 రైతు సేవా కేంద్రాలలో కొను కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారు, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ వారి మార్గనిర్దేశంతో కొనుగోలు ఏర్పాట్లు చేసినట్లు మార్క్ఫెడ్ డిఎం నాగమల్లిక తెలిపారు

## కెరీర్ గైడెన్స్ పై ఎబిఆర్‌సిఈ అవగాహనా సదస్సు

**మైలవరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్.వెంకట రత్నం, ఎన్.ఎస్.ఎఫ్ కోఆర్డినేటర్, ఆయన్స్ క్లర్ విజయవాడ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో టెక్ సెకండ్ ఇయర్ విద్యార్థిని, విద్యార్థులకు "గైడెన్స్ అనే అంశంపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్ సాంబశివరావు, యండి, మైక్రోలింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మేకా శ్రీలత (యుఎస్ఏ) ఎన్.ఎస్.ఎఫ్. విజయవాడ చాప్టర్ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్ సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇంజనీరింగ్‌లో మీకు నచ్చిన కోర్సులను ఎంచుకోని, చదివింది గుర్తు పెట్టుకోవడం వంటి పద్ధతులను పాటించాలో తెలిపారు. మేకా స్త్రీలత మాట్లాడుతూ చదువుతో పాటు సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడం చాలా ముఖ్యమని, డిజిటల్ మార్కెటింగ్, సెరీకల్చర్, యానిమేషన్ వంటి కోర్సులు ద్వారా ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లకిరెడ్డి బాలిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ లకిరెడ్డి పసంద్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.బి రమేష్ రెడ్డి, కళాశాల ఎన్.ఎస్.ఎఫ్ కో ఆర్డినేటర్ జి.నాగిరెడ్డి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చాలి

### రాష్ట్ర నాయకులు కొండేరు రమేష్ డిమాండ్

**కంచికచర్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** గ్రామీణ రైతు సోదరులకు ఆర్థిక పరమైన సేవలందిస్తూ, గ్రామీణ ప్రాంత అభివృద్ధికి పాటుపడుతున్న సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎస్సీ ఎస్టీ బీసీ, సి, అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కొండూరు రమేష్ డిమాండ్ చేశారు. కంచికచర్ల సహకార బ్రాంచ్ ఆధ్వర్యంలో సహకార సంఘ ఉద్యోగులు చేపట్టిన దీక్ష శిబిరాన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, సీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కొండూరు రమేష్ మంగళవారం సందర్శించి నిరవధిక దీక్ష చేపట్టిన వారికి తన మద్దతను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార సంఘాల బ్యాంక్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కొండూరు రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు సహకార సంఘాల ఉద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వం ఇలా దోబూచులాడడం చాలా దారుణం అన్నారు. సహకార సంఘ ఉద్యోగస్తులను ఇలా రోడ్డు మీదకు వచ్చి దీక్షలు చేయటం చాలా బాధాకరమని, వారికి దఫాలుగా రావాల్సిన వేతన సవరణలను ప్రభుత్వం వెంటనే అమలు చేసే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన పేర్కొన్నారు. అప్పటివరకు మధ్యంతర భృతిని రిలీజ్ చేయాలని, అలాగే



గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేయాలని, పదవి విరమణ వయస్సు ప్రభుత్వ ఉద్యోగస్థుల మాదిరి 62 సంవత్సరాలు చేయాలని, ఇంకా వారి న్యాయపరమైన డిమాండ్లు ప్రభుత్వం వారు సానుకూలంగా పరిగణనలోకి తీసుకొని పరిష్కార దిశగా నిర్ణయం తీసుకోవాలని రమేష్ ప్రభుత్వానికి తెలియజేయడం జరిగినది. ఈ ఆందోళన కార్యక్రమంలో కంచికచర్ల పరిధిలోని గల 7 బ్రాంచీల పరిధిలోగల సహకార సంఘ ఉద్యోగస్తులు ఈ నిరవధిక దీక్ష నందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ కృష్ణా జిల్లా యూనిట్ అధ్యక్షులు ఎం లీలావతి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## మార్చి 14కు జరిగే లోక అదాలత్‌ను కక్షి దారులు సద్వినియోగ పరుచుకోవాలి


**నందిగామ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** న్యాయ సేవలు ప్రజలందరికీ ఎటువంటి తారతమ్యాలు లేకుండా కక్షిదారులందరు సమానమైన న్యాయం జరగాలని సదుద్దేశంతో ఏర్పాటుచేసిన జాతీయ నేషనల్ లోక్ అదాల్‌లను అందరూ సద్వినియోగపర్చుకోవాలని నందిగామ మండల సర్వీస్ కమిటీ ఛైర్మన్ మరియు 16వ అదనపు జిల్లా కోర్టు జడ్జి పి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మార్చి నెల 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ నందు మండల లీగల్ సర్వీస్ కమిటీ పరిధిలో ఉన్న నాలుగు మండలాల్లో గల కక్షిదారులు 4 కోర్టు పరిధిలోని కేసులలో రాజీ పడదగినకేసులు అనగా మోటారు వాహన ప్రమాద బీమాలు, భూ తగాదాలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకులకు సంబంధించిన కేసులు, రాజీ పడదగిన ఇరు వర్గాల కక్షిదారులకు క్రిమినల్ కేసులు, భార్య భర్తలకు సంబంధించిన కేసులు మొదలైన కేసులను రాజీ చేసుకోవచ్చని నందిగామ మండల సర్వీస్ కమిటీ ఛైర్మన్ మరియు 16వ అదనపు జిల్ల జిల్లా కోడ్ జెడ్జి శ్రీనివాసరావు ఒక ప్రకటన ద్వారా మంగళవారం ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులు సమస్యలను అధిగమించేందుకు ఈ లోక్ అదాల్ ఎంతగానో దోహద పడుతుందన్నారు. రాజీమార్గమే రాజమార్గమని దీనివలన కక్షిదారులకు సమయం,



డబ్బు, ఇరు వర్గాల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణ నెలకొంటుంది అన్నారు. ఇరు వర్గాల వారు సోదరీ భావంతో కలిసి ఉండవచ్చునని, నందిగామ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్, 16వ అదనపు జిల్లా పి. శ్రీనివాసరావు తెలిపారు.

## మై టిడిపి యాప్ పై టిడిపి కార్యకర్తలకు అవగాహన

**నందిగామ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం అనాసాగరం నందు




దుగ్గిదేవి గోపీకృష్ణ ఆధ్వర్యం లో మై టీడీపీ యాప్ గురించి అవగాహన కల్గించి యాప్ యొక్క ప్రాముఖ్యత యాప్ ఏ విధంగా డౌన్లోడ్ చేసుకోవాలని కార్యకర్తలకు ప్రజలకు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో అనాసాగరం తెలుగుదేశం పార్టీ నాయకులు దుగ్గిదేవి గోపీకృష్ణ, పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండాల పుష్పవతి, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి పెద్దపీట

## సర్పంచ్ లావూరి గీతా మహాలక్ష్మి సెక్రటరీ చక్రవర్తి

**ఎ కొండూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో సర్పంచ్ లావూరి గీతా మహాలక్ష్మి సెక్రటరీ ధారావతు చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళ వారం దోమల నివారణకు మలాథిన ఫాగింగ్ జరిపారు. ఈ కుమ్మరి కుంట్ల ఎస్టీ మహిళా సర్పంచ్ గీతా మహాలక్ష్మి




సెక్రటరీ చక్రవర్తిలు ప్రజా సహకారంతో ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య నివారణకు చర్యలు డ్రైన్లలో పూడికతీత పనులు బ్లీచింగ్ చల్లడం లాంటి ముమ్మరంగా నిర్వహిస్తుండటం పట్ల గ్రామ ప్రజలు సర్పంచ్ గీతామహాలక్ష్మి, సెక్రటరీ చక్రవర్తిలు సాధించిన గ్రామాభివృద్ధి ప్రజారోగ్యం చర్యలను ప్రశంసించారు. తెలుగుదేశం నాయకులు ఏఎన్ఎంలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## నందిగమ సొసైటీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కొట్టే హరికృష్ణ(బద్రి)....

**నందిగామ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** నందిగామ ప్రాథమిక వ్యవసాయసహకరా సంఘం అధ్యక్షులుగా కొట్టే హరికృష్ణ, మెంబర్స్ గా గంటా వెంకట్రావు మన్నెంవేణుగోపాల్ మంగళవారం నందిగామ సొసైటీ నందు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలను చేపట్టారు. సొసైటీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన కొట్టే హరికృష్ణ మాట్లాడుతూ



రైతులకు అన్ని విధాల తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మేనేజర్ పాపట్ల బాబురావు సూపర్వైజర్లు బండి శ్రీనివాసరావు సెక్రటరీ తాటిరామ్మోహన్రావు, సొసైటీ ఉద్యోగులైన ఎస్ వెంకట్ నారాయణ ఏ రామకృష్ణ బి వెంకటేశ్వరరావు సమక్షంలో బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరు గ్రామాల ప్రజలు రైతులు కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సొసైటీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిని కొట్టే హరికృష్ణ మెంబర్స్‌ను కేడిసిసి బ్యాంక్ మేనేజర్ బాపట్ల బాబురావుతో పాటు మరి కొంతమంది ఉద్యోగస్తులు వారిని శాల్వాలతో సన్మానించారు.

## టైర్ల మార్కెట్‌లోకి బాలకృష్ణ ఇండస్ట్రీస్ లిమిటెడ్

**విజయవాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ఆన్ హైవే పోర్ట్‌ఫోలియోను అందుబాటులోకి తీసుకువచ్చి భారతదేశ వినియోగదారుల టైర్ల మార్కెట్‌లో ప్రవేశిస్తున్నట్లు ఆఫ్ హైవే టైర్ విభాగంలో ప్రపంచ అగ్రగామి అయిన బాలకృష్ణ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రతినిధులు తెలిపారు.టూ వీలర్లు, మీడియం, హెవీ వాణిజ్య వాహనాలు కోసం పర్పస్ బిల్ట్ ఉత్పత్తులను అందిస్తున్నామని, ఎలివేట్ యువర్ డ్రైవ్ అనే జాతీయ బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించామన్నారు.

